తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శనివారం, జూన్ 14, 2025 | సంపుటి-1 సంచిక-184 పేజీలు-12
The Largest Readers Local Digital Daily



## పటాన్‌చెరు ఇక్రిశాట్‌కు ఏపీ డిప్యూటీ సీఎం

పటాన్ చెరు, జూన్ 13 (సిరి న్యూస్): ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శుక్రవారం పటాన్ చెరులోని ఇక్రిశాట్ కు వచ్చారు. ఇటీవల సింగపూర్ పాఠశాలలో అగ్ని ప్రమాదంలో గాయపడ్డ కుమారుడు మార్క్ శంకర్ అడ్మిషన్ కోసం వచ్చిన పవన్ ఇక్రి శాట్ లో ఉన్న ఇంటర్నేషనల్ స్కూల్ లో చేర్పించారు.







# కదిలిన యంత్రాంగం

ఇంద్రేశం అక్రమ నిర్మాణాలపై యాక్షన్ షురూ

- డీఎల్పీఓ ఎంక్వైరీకి ఆదేశించిన డీపీఓ
- తక్షణమే విచారణ చేపట్టిన డీఎల్పీఓ
- అనుమతులకు మించి కడుతున్న అపార్టుమెంట్లపై విచారణ
- నివేదిక డీపీఓకు అందజేత
- సెట్ బ్యాక్ గల్లంతయినట్టు గుర్తింపు
- రెండు, మూడు రోజుల్లో అక్రమ నిర్మాణాలపై చర్యలు
- సిరి కథనంపై గ్రామస్తుల ప్రశంసలు

వివరాలు 3లో

అక్రమ నిర్మాణాలపై అధికారులు కొరడా ఝుళిపించేందుకు రంగం సిద్ధం చేశారు..పటాన్‌చెరు మండలం ఇంద్రేశంలో అక్రమ నిర్మాణాలపై విచారణ చేసి నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి పంపించారు..సిరి దిన పత్రిక★లో శుక్రవారం వచ్చిన ★అక్రమ నిర్మాణాల అడ్డా ఇంద్రేశం అనే కథనంపై డీపీఓ సాయిబాబ స్పందించి తక్షణ ఎంక్వైరీకి డీఎల్పీఓ అనితకు ఆదేశాలిచ్చారు. డీపీఓ ఆదేశాల మేరకు డీఎల్పీవో శుక్రవారం ఇంద్రేశం గ్రామంలోని అక్రమ కట్టడాలను పరిశీలించి రిపోర్టు తయారు చేసి హుటాహుటిన డీపీఓకు అందజేశారు. 2,3 రోజుల్లో ఇంద్రేశంలో అక్రమ నిర్మాణాల భరతం పట్టేందుకు అధికారులు సిద్ధం అవుతున్నారు.

-పటాన్‌చెరు, (సిరి న్యూస్)



## బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

- సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ ను కలిసిన కలెక్టరేట్ సిబ్బంది
- పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు
- ఘన స్వాగతం పలికిన అదనపు కలెక్టర్ ఆర్డీవో..

6

## మీ పిల్లలు చదివేది ఎక్కడ సారూ!

- ప్రభుత్వ టీచర్ల ఆత్మ గౌరవానికి అగ్ని పరీక్ష
- ప్రభుత్వ విద్యపై నమ్మకం.. ప్రవేట్ బడిపై మోజు
- ఉపాధ్యాయులకు కనువిప్పు కలిగించేనా ?
- ప్రభుత్వ బడుల భవిష్యత్తుకు నమ్మకమే పునాది

బడిబాటలో ఉపాధ్యాయులకు ఎదురైన షాకింగ్ ప్రశ్నలు




5



## మనమంతా ఒక కుటుంబం

- యువత వ్యసనాలను వీడాలి
- ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- జీవితంలో ఉన్నతంగా ఎదగాలి
- ప్రజలను మోసం చేసిన రేవంత్
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

2



# మనమంతా ఒక కుటుంబం



- యువత వ్యసనాలను వీడాలి
- ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- జీవితంలో ఉన్నతంగా ఎదగాలి
- ప్రజలను మోసం చేసిన రేవంత్
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

## మీరంతా నా తమ్ముళ్లు





**సిద్దిపేట, జూన్ 13 (సిరి న్యూస్) :** మీరు నేను మనమంతా ఒక కుటుంబంలా ఉన్నామని మీరంతా నా ఆత్మీయ తమ్ముళ్ళని, యువత మత్తు పదార్థాలు, గంజాయి ఇతర వ్యసనాలను విడిచిపెట్టాలని యువతను ఉద్దేశిస్తూ మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. గురువారం రాత్రి జరిగిన యువ విద్యార్థి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆయన బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సందర్భంగా పాదయాత్ర చేసిన యువ విద్యార్థులను సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..గులాబీ జెండా కోసం మీ పటిమ.. పట్టుదలను నా గుండెల్లో పెట్టుకుంటానని,సిద్ధిపేటలో పుట్టిన గులాబీ జెండా రజతోత్సవం జరుపుకుందని, రజతోత్సవానికి ప్రత్యేకంగా నిలువడానికి సిద్ధిపేట నుండి వరంగల్ వరకు పాదయాత్రగా వచ్చిన మీ అందరికి పేరు పేరున ధన్యవాదాలన్నారు. ఇంత సుదీర్ఘ పాదయాత్రను ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి విజయవంతం చేసిన మీకు ఏం చేసినా తక్కువేనన్నారు. పోయిన సమయం తిరిగి రాదు..ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకొని, జీవితంలో ముందుకు సాగడమే ముఖ్యమన్నారు. రైతులను, ఉద్యోగులను, విద్యార్థులను, వృద్ధులను, యువతను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజలకు పాలు ఏందో.. నీళ్లు ఏందో అర్థం అయ్యిందని,వాళ్లే ఈ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.










# కదిలిన యంత్రాంగం

అక్రమ నిర్మాణాలపై అధికారులు కొరడా ఝుళిపించేందుకు రంగం సిద్ధం చేశారు..పటాన్‌చెరు మండలం ఇంద్రేశంలో అక్రమ నిర్మాణాలపై విచారణ చేసి నివేదికను జిల్లా పంచాయతీ అధికారికి పంపించారు..సిరి దిన పత్రిక★లో శుక్రవారం వచ్చిన ★అక్రమ నిర్మాణాల అడ్డా ఇంద్రేశం అనే కథనంపై డీపీఓ సాయిబాబ స్పందించి తక్షణ ఎంక్వైరీకి డీఎల్పీఓ అనితకు ఆదేశాలిచ్చారు. డీపీఓ ఆదేశాల మేరకు డీఎల్పీవో శుక్రవారం ఇంద్రేశం గ్రామంలోని అక్రమ కట్టడాలను పరిశీలించి రిపోర్టు తయారు చేసి హుటాహుటిన డీపీఓకు అందజేశారు. 2,3 రోజుల్లో ఇంద్రేశంలో అక్రమ నిర్మాణాల భరతం పట్టేందుకు అధికారులు సిద్ధం అవుతున్నారు.

-పటాన్‌చెరు. జూన్ 13(సిరి న్యూస్)

- ఇంద్రేశం అక్రమ నిర్మాణాలపై యాక్షన్ షురూ
- డీఎల్పీఓ ఎంక్వైరీకి ఆదేశించిన డీపీఓ
- తక్షణమే విచారణ చేపట్టిన డీఎల్పీఓ
- అనుమతులకు మించి కడుతున్న అపార్టుమెంట్లపై విచారణ
- నివేదిక డీపీఓకు అందజేత
- సెట్ బ్యాక్ గల్లంతయినట్టు గుర్తింపు
- రెండు, మూడు రోజుల్లో అక్రమ నిర్మాణాలపై చర్యలు
- సిరి కథనంపై గ్రామస్తుల ప్రశంసలు


శుక్రవారం జూన్-13-2025 www.siridaily.com | సిరి | 3

అక్రమ నిర్మాణాల అడ్డా ఇంద్రేశం!

*సిరి పత్రిక*లో వచ్చిన కథనం ఇంద్రేశం గ్రామంలో సంచలనం సృష్టించింది. గ్రామంలోని మాజీ ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు ప్రశంసలు కురిపించారు. అక్రమ అనుమతులతో గ్రామంలో పుట్టగొడుగుల్లా అపార్టుమెంట్లు, భారీభవంతులు నిర్మిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాన్ని అధికారుల పాలనలో భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. సెట్ బ్యాక్‌లు లేకుండా, రోడ్లు లేకుండా, తాగు నీరు రాక సౌకర్యాలు ఏర్పాటు కాకుండా గ్రామం కళావిహీనం చేశారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

## డీఎల్‌పీవో విచారణ...

ఇంద్రేశం గ్రామంలో శుక్రవారం డీపీఓ ఆదేశాల మేరకు డీఎల్పిఓ అనిత పర్యటించి అనుమతులకు మించి పై అంతస్తులను కడుతున్న నిర్మాణాలను పరిశీలించారు. డిఎల్పిఓ అనిత అనుమతులకు మించి వేస్తున్న బహుళ అంతస్తుల అపార్ట్మెంట్లను, భవనాలను పరిశీలించారు. *సిరి పత్రిక*లో వచ్చిన సెట్ బ్యాక్లు గల్లంతు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లకు జాగా కరువు తదితర అంశాలపై ఎంక్వయిరీ నిర్వహించారు. విచారణలో సిరి పత్రికలో వచ్చిన కథనాలుగా వాస్తవాలుగా తేలాయి. సెట్ బ్యాకులు లేకపోవడం, ట్రాన్స్ఫార్మర్లకు జాగా లేకపోవడం, అనుమతులకు మించి అంతస్థులు వేయడం, ఇతర అంశాలు, లోపాలు ఆమె విచారణలో కనిపించాయి. విచారణ అంశాలను రిపోర్టుగా తయారుచేసి డిపిఓ సాయిబాబాకు అందజేశారు.

## రెండు రోజుల్లో యాక్షన్...

ఇంద్రేశం అక్రమ నిర్మాణాలపై రెండు, మూడు రోజుల్లో యాక్షన్ తీసుకునేందుకు జిల్లా పంచాయతీ అధికారి సిద్ధమవుతున్నారని సమాచారం. అక్కడ చక్రం తిప్పుతున్న అధికారులు ఎవరెవరు అనే అంశం కూడా విచారణలో ఉందని తెలుస్తున్నది. అసలు ప్రత్యేక అధికారుల పాలనలో ఎన్ని ఆక్రమణ నిర్మాణాలు ప్రారంభమయ్యాయి ? ఎన్ని అపార్ట్మెంట్లు నిర్మించారు అనే తదితర అంశాల పైన విచారణ కొనసాగాల్సి ఉంది. పాలక మండలి ఉన్న సమయంలో ఇచ్చిన అనుమతులు కాకుండా ప్రత్యేక అధికారుల పాలనలో అధిక శాతం అక్రమ నిర్మాణాలకు ప్రోత్సాహం అందించినట్టుగా తెలుస్తున్నది. అసలు ఇంద్రేశంలో ఎన్ని నిర్మాణాలకు అధికారులు అనుమతులు ఇచ్చారు? ఎన్ని అక్రమ నిర్మాణాలని అధికారులు గుర్తించారు.? అనేది ఇప్పటికీ ప్రశ్నార్ధకంగానే ఉంది. గతంలో జరిగిన ఎంక్వయిరీలు అన్ని తూతూ మంత్రంగా ఉన్నాయి. ఇప్పటికీ అధికారుల వద్ద ఇంద్రేశంలో ఎన్ని అక్రమ నిర్మాణాలు జరిగాయనే లెక్క మాత్రం లేకపోవడం గమనార్హం. అధికారుల యాక్షన్ పై ప్రజలు ఆసక్తి తో ఉన్నారు. ఈసారి నిజమైన యాక్షన్ ఉంటుందని భావిస్తున్నారు.

## డిపిఓ ఆదేశాల మేరకు విచారణ చేశాం: డిఎల్పిఓ అనిత

డిపిఓ సాయిబాబా ఆదేశాల మేరకు ఇంద్రేశం గ్రామంలో నిర్మాణాలపై, అనుమతులకు మించి పై అంతస్తులు వేస్తున్న అపార్ట్మెంట్లపై విచారణ నిర్వహించాం. విచారణలో బిల్డింగ్స్ యాజమాన్యాలు నిభందనలు పాటించకపోవడం కనిపించింది. వాటిపై, సెట్ బ్యాక్ ఆక్రమించిన వారిపై యాక్షన్ ఉంటుంది. డిపిఓ ఆదేశాలు రానున్నాయి. రెండు, మూడు రోజుల్లో యాక్షన్ అమలు చేస్తాం.

# రైతునేస్తంకు ఏర్పాట్లు చేయాలి

- పండుగ వాతావరణంలో నిర్వహించాలి
- టెలీకాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు



**మెదక్ కలెక్టరేట్, జూన్ 13 (సిరి న్యూస్) :** ఈ నెల 16వ తేదీన వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరగనున్న రైతునేస్తం కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లను చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. మెదక్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా వ్యవసాయ అధికారి, వినయ్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమం ద్వారా రైతులతో ముఖాముఖి మాట్లాడతారని, ఆ ప్రసారాన్ని అన్ని రైతునేస్తం కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారని కలెక్టర్లకు తెలిపారు. ప్రతినిధులను ఆహ్వానించి, ప్రతి ప్రాంతం నుంచి కనీసం 250 మంది రైతులు హాజరయ్యేలా చూసి కార్యక్రమాన్ని సముచితంగా నిర్వహించాలని కలెక్టర్లను ఆయన కోరారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు వ్యవసాయ నిపుణులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు 500 కేంద్రాల్లో అందుబాటులో ఉన్న వీడియో కాన్ఫరెన్స్ సదుపాయాన్ని విస్తరించి ఈ నెల 16 నుండి అదనంగా మరో 1000 కేంద్రాల్లో అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఈ సదుపాయం ద్వారా నిపుణులు ఏఏ పంటలు వేసుకోవాలి, ఆధునిక సాగు విధానాల గురించి రైతులకు తరచూ సూచనలు ఇస్తారని సీఎస్ చెప్పారు. అనంతరం వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం కోసం ప్రతి రైతునేస్తం కేంద్రంలో సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారితో పాటు మండల స్థాయి అధికారిని నియమించాలని కలెక్టర్లను కోరారు. కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఆయన సూచించారు.

# యాదవులను మోసం చేసిన ఘనత బీఆర్ఎస్ దే

- గొర్రెల కోసం కట్టిన డీడీలు వాడుకున్నది మీరు కాదా?



**సిద్దిపేట, జూన్ 13 (సిరి న్యూస్)** యాదవులను మోసం చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీ దేనని, గొర్రెల కోసం కట్టిన డీడీలను వాడుకుంది మీరు కాదా అని చిన్న కోదూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ మండిపడ్డారు. ఈ సందర్భంగా చిన్నకోదూరు మండల కేంద్రం లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం సిద్దిపేట నియోజకవర్గ శ్రీకృష్ణ యాదవ్ ఫంక్షన్ హాల్ లో పాలకవర్గం ఏర్పాటు చేసిన పదవ తరగతి లో ప్రతిభ చూపిన విద్యార్థుల సత్కార కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం గొర్రెల డీడీలు వాపస్ ఇచ్చి యాదవులను మోసం చేసిందని మాట్లాడడం సిగ్గుచేటని, అంతే కాకుండా గత ఇరవై ఏళ్లుగా సిద్దిపేట నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న హరీష్ రావు రెండుసార్లు మంత్రిగా కొనసాగి, యాదవుల ఓట్లు దండుకొని యాదవులకు మాత్రం కనీసం ఒక కౌన్సిలర్ టికెట్, లేదా ఒక జెడ్పిటిసి టికెట్ అయినా ఇవ్వకుండా యాదవులను మోసం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. గత మీ ప్రభుత్వ హయాంలో యాదవులు విద్యావంతులైతే ఎదురు తిరిగి ప్రశ్నిస్తారనే ఉద్దేశంతో యాదవులు గొర్రెలు కాసుకొని బ్రతకాలని ప్రతి యాదవ సభ్యుల నుండి డి డి ల పేరుతో ఒక్కో డి డి కి సుమారు రూ. ముప్పై ఐదు వేలు కట్టించుకుని, గొర్రెల రీసైక్లింగ్ పేరుతో యాదవుల పేరుతో దళారులు, మీ బిఆర్ఎస్ నాయకులు కోట్ల రూపాయలు దండుకున్నారు తప్ప యాదవులకు మాత్రం ఒరిగిందేమీ లేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే యాదవులపై చిత్తశుద్ధి తో గొర్రెల స్కీం పై జరిగిన అవినీతి విచారణ కు ఆదేశించి డిడి లు వాపస్ ఇప్పించి, యాదవులను ఆదుకుంటున్నారని, ఇప్పటికైనా తన అబద్ధాలతో కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లుడు రాజకీయాలు మానుకొని, నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సందబోయిన పరశురాం యాదవ్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు జయంత్ యాదవ్, ఎస్ సి సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, ఎస్సీ సెల్ మండల మాజీ అధ్యక్షులు నముండ్ల వినోద్, ఎగుర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# విమాన ప్రమాద ఘటన బాధాకరం

- డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండి షాబుద్దీన్

**సిద్దిపేట, జూన్ 12 (సిరి న్యూస్)** విమాన ప్రమాద ఘటనలో సుమారు రెండు వందల డెబ్బై మంది చనిపోవడం ఎంతో కలచివేసిందని, ఇలాంటి దుర్ఘటనలు ఎంతో బాధాకరమని, డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి షాబుద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ గుజరాత్ లో జరిగిన విమాన ప్రమాద ఘటన అత్యంత బాధాకరమని, టాటా కంపెనీ వారు మృతి చెందిన ఒక్కొక్క కుటుంబానికి నష్టపరిహారంగా రూ.కోటి ప్రకటించడం ఆహ్వానిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం కూడా ఆలోచించి రూ.కోటి నష్ట పరిహారం అందించి ప్రతి కుటుంబానికి అండగా నిలవాలి అన్నారు. ఎయిర్ ఇండియా కు సంబంధించిన విమాన ప్రమాదంపై దర్యాప్తు బృందాలు విమానంలోని డివిఆర్ ను పరిశీలిస్తూ ప్రమాదంపై దర్యాప్తు ముమ్మరం చేయడం ఎంతో హర్షనీయమన్నారు. ఈ ఘటనలో అభం శుభం తెలియని మెడికోలు మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు మెరుగు రాజు, అనిల్, రఘు పలువురు పాల్గొన్నారు.



## ఇసుక స్టాక్ పాయింట్ల నుండే

# సరఫరా చేయాలి

- జీరో పర్మిట్ సిస్టం ద్వారా కాంట్రాక్టర్లు ఆన్ లైన్ ద్వారా కొనుగోలు చేయాలి
- అధికారులను ఆదేశించిన కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ కలెక్టరేట్, జూన్ 13 (సిరి న్యూస్) :** ప్రభుత్వ నిర్మాణాలకు జీరో పర్మిట్ సిస్టం ద్వారా కాంట్రాక్టర్లు ఆన్ లైన్ లో మైనర్, మినరల్స్, ఇసుక, కంకర కొనుగోలు చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ రాహుల్ రాజ్ అధ్యక్షతన జరిగిన మైనింగ్ శాఖ సమన్వయ సమావేశంలో మైనింగ్ లైసెన్సుల జారీ, ఖనిజ వనరుల నిర్వహణ, మైనింగ్ లీజుల అనుమతులు, అక్రమ మైనింగ్, ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక సరఫరా వంటి అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ స్టేట్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ అభివృద్ధి పనులకు కావలసిన ఇసుక ఇండెంట్ ఇరిగేషన్, పంచాయిరాజ్, రోడ్డు భవనాలు, తదితర శాఖల ఇంజనీరింగ్ అధికారులు జిల్లాలో ఉన్న స్టాక్ పాయింట్ల నుండే తెప్పించుకోవాలని, అదనపు అవసరం నిమిత్తం ఇతర జిల్లాల ఇసుక రీచ్ నుండి తెప్పించుకోవాలని సూచించారు. అక్రమ ఇసుక రవాణాను అరికట్టడానికి ప్రతి మండలంలో ఏర్పాటు చేసిన ఎన్ఫోర్స్ మెంట్ బృందాలు క్రియాశీలకంగా పనిచేసి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలన్నారు. జిల్లాలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుకను అవసరమయ్యే ఇసుకను ఉచితంగా అందించాలని, అందుకు అవసరమైన రవాణా ఖర్చు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడు భరిస్తారని తెలిపారు.



# ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందాలి

- పార్టీ కొరకు ప్రతి ఒక్కరు కలిసి పని చేయాలి
- ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్

**సిద్దిపేట జిల్లా, జూన్ 13 (సిరి న్యూస్)** ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా చూస్తూ, పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కలిసి పనిచేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ కోరారు. నూతనంగా రాష్ట్ర కార్మిక, గనులు, భూగర్భ శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ సిద్దిపేట అభివృద్ధికి మంత్రి కృషి చేస్తానని, నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్న తన వంతు బాధ్యతగా పరిష్కరిస్తానని మంత్రి తెలుపడం ఎంతో సంతోషం అన్నారు. ఈ సందర్భంగా మంత్రి సిద్దిపేట సమస్యలు, అభివృద్ధి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.



# మీ పిల్లలు చదివేది ఎక్కడ సారూ!

ప్రభుత్వ టీచర్: మీ పిల్లలను సర్కారు బడిలో చేర్పించండి..ఎన్నో సౌకర్యాలు ఉన్నాయి..మంచి విద్యను బోధించే ఉపాధ్యాయులు ఉన్నారు..కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తాం..మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి..

ఓ తల్లి : సార్...మీరు చెప్పేదంతా బాగానే ఉంది. కానీ ఒక చిన్న సందేహం... మీ పిల్లలు ఏ సర్కారు బడిలో చదువు తున్నారు? సర్కారు బడిలో అన్నీ బాగుంటే అధికారులు, టీచర్లు, నాయకుల పిల్లలు ప్రైవేట్ స్కూల్‌లో ఎందుకు చదువుతున్నారు ?

టీచర్ : సరే అమ్మా...మళ్ళీ కలుద్దాం...అంటూ అక్కడి నుండి చిత్తగించారు సర్కార్ పంతులయ్య..

ఈ సంభాషణ కల్పితం కాదు..మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలో ప్రత్యక్షంగా జరిగింది. ఒక్క పాపన్నపేట మండలంలోనే కాదు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయులకు ఎదురవుతున్న వ్యతిరేకత..




- బడిబాటలో ఉపాధ్యాయులకు ఎదురైన షాకింగ్ ప్రశ్నలు
- ప్రభుత్వ టీచర్ల ఆత్మ గౌరవానికి అగ్ని పరీక్ష
- ప్రభుత్వ విద్యపై నమ్మకం..ప్రవేట్ బడిపై మోజు
- ఉపాధ్యాయులకు కనువిప్పు కలిగించేనా ?
- ప్రభుత్వ బడుల భవిష్యత్తుకు నమ్మకమే పునాది

అంతు అన్నపూర్ణ నర్సింలు
(పాపన్నపేట-సిరిన్యూస్)

ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఎదురవుతున్న ప్రశ్నలు వారి ఆత్మగౌరవాన్ని ఆలోచింపజేసింది. 'బడి బాట' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య గురించి వివరిస్తున్న ఉపాధ్యాయులకు ఊహించని ప్రశ్నలు ఎదురవుతున్నాయి. గుణాత్మక విద్య, అన్ని సౌకర్యాలతో నాణ్యమైన బోధన అందిస్తాం..ప్రభుత్వ బడుల్లోనే మీ పిల్లలను చదివించండని మైకులు పెట్టుకొని, గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఎన్నడూ ఊహించని షాకింగ్‌కు గురవుతున్నారు. ఈ షాకింగ్ వింతగా అనిపించినా వాస్తవమనే మనోవేధన మాత్రం ఉపాధ్యాయుల్లో నెలకొంది. దీంతో తాము చెబుతున్న దానికి ఆచరిస్తున్న దానికి పొంతన లేకపోవడంతో ఆత్మనూన్యతా భావానికి గురవుతున్నారు. నిజంగా సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యను అందిస్తుంటే సర్కారు ఉపాధ్యాయుల పిల్లలను ఎందుకు చేర్చడం లేదనేది ప్రతిచోట ఉత్పన్నమవుతున్న ప్రశ్న..



## బడిబాటలో ఉపాధ్యాయులకు షాకింగ్ ప్రశ్నలు

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని, ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని నిరూపించడానికి ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. "మనబడి" కార్యక్రమం కింద ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల గొప్పదనాన్ని వివరిస్తున్నారు. వారి మాటల్లో నిజాయితీ, ప్రభుత్వ విద్యపై అచంచలమైన నమ్మకం తొణికిసలాడుతున్నాయి. మీ పిల్లలకు మంచి భవిష్యత్తు కావాలంటే, ప్రభుత్వ పాఠశాలలకు పంపండి. ఇక్కడ మేము వారికి చక్కటి విద్యతో పాటు, విలువలు కూడా నేర్పిస్తాం, అని ప్రతి ఇంటి దగ్గర ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు చెబుతున్నారు. ఉపాధ్యాయుల మాటలకు కొందరు తల్లిదండ్రులు తలూపారు. మరికొందరు అనుమానంగా చూశారు. అయితే కొందరి ఇండ్లలో మాత్రం ఊహించని ప్రశ్నలు ఉపాధ్యాయులను నిశ్శబ్దంలోకి నెట్టేసింది. ఆ ఇండ్లలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మాటలను శ్రద్ధగా విన్నారు. వారి ప్రసంగానికి పూర్తిగా కట్టుబడి ఉన్నట్లు కనిపించారు. అప్పుడు ఓ తల్లి "సార్, మీరు చెప్పేదంతా బాగానే ఉంది. కానీ, ఒక చిన్న సందేహం. మీ పిల్లలు ఏ స్కూల్‌లో చదువుతున్నారు?" అని సూటిగా అడిగింది. ఆ ఒక్క ప్రశ్న ఉపాధ్యాయులను స్తంభింపజేసింది. క్షణం ముందు వరకు వారు ప్రసంగించిన ధైర్యం, ఆత్మవిశ్వాసం ఒక్కసారిగా అదృశ్యమయ్యాయి. వాస్తవానికి, ఆ ఉపాధ్యాయుడు తన పిల్లలను ఒక ప్రైవేటు పాఠశాలలో చేర్చారు. ఆర్థిక స్థోమత అడ్డురాకపోయినా, సమాజం నుంచి వచ్చే ఒత్తిడి, ప్రైవేటు పాఠశాలల పట్ల ఉన్న సాధారణ నమ్మకం వారిని అలా చేయించాయని చెప్పవచ్చు

## ప్రభుత్వ టీచర్ల ఆత్మగౌరవంపై అగ్నిపరీక్ష..

విద్యార్థుల తల్లిదండ్రుల నుండి తలెత్తిన ప్రశ్నలు వారిని ఆత్మపరిశీలన చేసుకునేలా చేసింది. తాము చెప్పే మాటలకు, వారి ఆచరణకు మధ్య ఉన్న వైరుధ్యాన్ని ఆ తల్లి అడిగిన ఒక్క ప్రశ్నతో బయటపెట్టింది. ఆ ఇండ్లలో నెలకొన్న నిశ్శబ్దం, ఆ తల్లిదండ్రుల ఎదురుచూపులు వారికి బరువయ్యాయి. వారు ఏమీ మాట్లాడలేకపోయారు. వారి మౌనం, అక్కడ ఉన్న అందరికీ సమాధానం చెప్పినట్లైంది. ఆ సంఘటన తర్వాత, ఆ ఉపాధ్యాయుడు లోలోపల మథనపడ్డారు. వారు ప్రజలకు మంచి చేయాలనుకుంటున్నా, తమ వ్యక్తిగత నిర్ణయం వల్ల లక్ష్యానికి అడ్డు వస్తుందని గ్రహించారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు నమ్మకం కలిగించాలంటే, ముందుగా తామే ఆ వ్యవస్థను విశ్వసించాలని అర్థం చేసుకున్నారు. బహుశా, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చడమే తమ మాటలకు నిజమైన బలాన్ని ఇస్తుందని వారికి అనిపించింది. నమ్మకం అనేది మాటలతో కాదు.. చేతలతో రావాలి. ఈ వ్యవహారంతో ప్రభుత్వ టీచర్ల ఆత్‌గౌరవ◌ానికి అగ్ని పరీక్షగా మారింది.

## నమ్మకం గెలుస్తుందా?

గ్రామాలలో విద్యార్థుల తల్లిదండ్రులు అడిగే ప్రశ్నలకు ఉపాధ్యాయులు సమాధానాలు చెప్పలేకపోయారు. ప్రభుత్వ పాఠశాలలు మెరుగుపడాలంటే ఉపాధ్యాయుల, రాజకీయ నాయకుల, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తేనే ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలకు నమ్మకం వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. ప్రభుత్వ విద్యపై నమ్మకం పెరగాలంటే, ప్రభుత్వ ఉద్యోగులు స్వయంగా తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్చడం ఒక కనువిప్పుగా ఉంటుందని ఈ సంఘటన ఉపాధ్యాయులకు తెలియజేసింది.











# బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ ప్రావీణ్య







- సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్ ను కలిసిన కలెక్టరేట్ సిబ్బంది
- పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు
- ఘన స్వాగతం పలికిన అదనపు కలెక్టర్ ఆర్డీవో..

సంగారెడ్డి ప్రతినిధి, జూన్ 12 (సిరి న్యూస్): సంగారెడ్డి ఐబి గెస్ట్ హౌస్ కి చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యకి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డీవో రవీంధర్ రెడ్డి మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో నూతన జిల్లా కలెక్టర్ గా పి.ప్రావీణ్య, శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. 2016 బ్యాచ్ ఐఏఎస్ అధికారైన పి. ప్రావీణ్య గతంలో హనుమకొండ జిల్లా కలెక్టర్గా, అలాగే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్గా, జిహెచ్ఎంసి అదనపు కమిషనర్గా అనేక పరిపాలనాత్మక బాధ్యతలు నిర్వహించారు.

## మెదక్ జిల్లా పౌరసరఫరాల అధికారిగా నిత్యానంద

మెదక్ కలెక్టరేట్, జూన్ 13, (సిరి న్యూస్) :-మెదక్ జిల్లా పౌరసరఫరాల అధికారిగా నిత్యానంద శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించారు. గతంలో మెదక్ జిల్లా సివిల్ సప్లయి అధికారిగా పని చేసిన సురేష్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాకు బదిలీ కాగా ఆయన స్థానంలో జగిత్యాల జిల్లా నుంచి నిత్యానంద మెదక్ కు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నిత్యానంద మాట్లాడుతూ...జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ ఆదేశాలు సలహాలు, సూచనలు పాటిస్తూ పౌరసరఫరాల శాఖ విధులను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట సివిల్ సప్లయి డీఎమ్ జగదీశ్ తదితరులు ఉన్నారు.





## ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించండి

- ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతి పత్రం

అల్లాదుర్గం.. జూన్ 13 (సిరి న్యూస్) అల్లాదుర్గం ప్రభుత్వ కళాశాల వచ్చే విద్యార్థుల కోసం రవాణా సౌకర్యం కల్పించాలని కోరుతూ కళాశాల అధ్యాపకులు నరసింహారెడ్డి శుక్రవారం నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో ని గడి పెద్దాపూర్ , ముసలాపూర్, టేక్మాల్ మండలంలోని



బర్దిపూర్ గ్రామాల విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. సరైన రవాణా సౌకర్యం లేక పోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థుల సమస్య తీర్చాలని డిపో మేనేజర్కు వివరించారు.

# చెత్త సేకరణ ఎలా..?



▪ ట్రాక్టర్లు లేక పారిశుద్ధ్య కార్మికుల ఇబ్బందులు

**మనోహరాబాద్, జూన్ 13 (సిరి న్యూస్ :** మనోహరాబాద్ మండలంలో ఇంటింటికి సేకరించే చెత్తను రవాణా చేయడానికి ట్రాక్టర్ లేక పారిశుద్ధ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని జిల్లా పంచాయతీ కార్మిక సంఘం కార్యదర్శి ఆసిఫ్ తెలిపారు. చెత్తను సేకరించి ట్రాక్టర్ల ద్వారా డంపు యార్డుకు తరలించేందుకు ప్రభుత్వం నిర్వాహణ నిధులు మంజూరు చేయకపోవడంతో చెత్తను సరఫరా చేసే ట్రాక్టర్ల తాళాలు గ్రామ పంచయతీ కార్యదర్శులు ట్రాక్టర్ల తాళాలను గత రెండు రోజుల క్రితం ఎంపీడీవోకు అప్పగించారని వారు తెలిపారు. మూడు రోజుల నుండి ఇంటింటికీ సేకరించిన చెత్తను డంపు యార్డులకు తరలించడానికి ట్రాక్టర్లు రాకపోవడంతో చెత్తను వీధులలో, రోడ్ల పైన వేస్తున్నారని తెలిపారు. దీంతో పరిశుద్ధ లోపంతో పాటు దుర్వాసనలు , దోమల స్వైర విహారాలు అధికం కావడంతో ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని తెలిపారు. ఇందులో భాగంగా మండల కేంద్రమైన మనోహరాబాద్ లో ఎక్కడ పడితే అక్కడ చిత్తం ఉండడంతో కార్మికులతో పాటు స్థానిక నాయకుడు పొట్టేల వెంకటేష్ గౌడ్, జిల్లా గ్రామ పంచాయతీ కార్మిక సంఘం కార్యదర్శి ఆసిఫ్ లు పోచమ్మ గుడి వద్ద సేకరించిన చెత్తను సంచులలో నింపి తరించే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి ట్రాక్టర్ల నిర్వహణ నిధులను మంజూరు చేసి చెత్తను తరలించడానికి తక్షణ చర్యలు చేపట్టి ప్రజలు రోగాల బారిన పడకుండ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# భూ భారతితోనే సమస్యలకు పరిష్కారం

• అదనపు కలెక్టర్ నగేష్



**కొల్చారం, జూన్ 13 (సిరి న్యూస్) :** భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. శుక్రవారం కుల్చారం మండలం ఎనుగండ్ల గ్రామంలో చేపట్టిన గ్రామ రెవెన్యూ సదస్సుకు హాజరైన రైతులు, ప్రజల భూ సమస్యల వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజలందరూ ఈ సదస్సులను సద్వినియోగించుకొని తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించవచ్చని వెల్లడించారు. రెవిన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లులేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు

**అల్లాదుర్గం, జూన్ 13 (సిరి న్యూస్) :** సొంత గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం.. వరమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, నాయకులు సుభాష్ రావు లు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బహిరన్ దిబ్బ, సీతానగర్, ముప్పారం గ్రామాలలో ఇందిరమ్మండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇల్లు లేని ప్రతి నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని వారన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందని, స్థానిక మాజీ ఎమ్మెల్యే తన సొంత గ్రామంలో కూడా నిరుపేదలకు ఇండ్లు.. ఇప్పించలేదని వారు దుయ్యబట్టారు. రాష్ట్ర ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో ఆందోల్ నియోజకవర్గం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో సాధ్యమని వారు తెలిపారు. మండలానికి 400 ఇండ్లు మొదటి విడుతలో మంజూరు కావడం జరిగిందని, ఇండ్లు లేని ప్రతి పేదవాడికి.. సొంతింటి కల తీర్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని పేర్కొన్నారు. హౌసింగ్ ఏఈ కౌశిక్, కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ కుమార్ గుప్తా, బేతయ్య, జైపాల్. విట్టల్ రెడ్డి, యాదగిరి, నాగయ్య, సాయిలు పాల్గొన్నారు.



# చేపల వేటకు వెళ్లి బాలుడు మృతి



**అల్లాదుర్గం, జూన్ 13 (సిరి న్యూస్) :** సరదాగా తన మిత్రులతో కలిసి చేపల వేటకు వెళ్లి చెరువులో ప్రమాదవశాత్తు జారిపడి ఈత రాక బాలుడు మృతి చెందిన సంఘటన అల్లాదుర్గం మండల పరిధిలోని అప్పాజీ పల్లి గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కుటుంబీకుల కథనం ప్రకారం అప్పాజీ పల్లి గ్రామానికి చెందిన గణపురం సాయిలు తన కుటుంబ సభ్యులతో బ్రతుకు దిరువు కోసం హైదరాబాదులోని జగద్గిరిగుట్టలో జీవనం సాగిస్తున్నాడు. పని నిమిత్తం తన స్వగ్రామానికి భార్య ఇద్దరు కొడుకులతో స్వగ్రామానికి రాగ , చిన్న కుమారుడు సతీష్ రావు (14) సంవత్సరాలు తన మిత్రులతో కలిసి సరదాగా చేపలు పట్టడానికి వెళ్లినట్లు.. ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడడంతో ఈత రాక మృతి చెందినట్లు ఎస్సై శంకర్ తెలిపారు. మృతుడి తండ్రి సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని, పోస్టుమార్టం నిమిత్తం మృతున్ని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పనులు ప్రారంభం



**చేగుంట, జూన్ 13 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో భాగంగా చేగుంట పట్టణ కేంద్రంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి సీహెచ్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వడ్ల నవీన్ కుమార్, పంపిణీ చేసి మొగ్గు పోయడం జరిగింది, ఈ సందర్భంగా వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ..

ఇండ్లు వచ్చిన వారు 400 నుండి 600 చదరపు అడుగుల లోపలే కట్టుకోవాలని, ఇండ్లను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, జిల్లా ఇంఛార్జి మంత్రివర్యులు కొండ సురేఖ, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ki కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఇందిరమ్మ కమిటీ సభ్యులు చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు తయ్యాబ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంశెట్టి సతీష్, మహిపాల్, నలిల్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# పిడుగుపాటుకు మహిళ మృతి

▪ ఒకరికి తీవ్ర గాయాలు



**శివంపేట్, జూన్ 13 (సిరి న్యూస్):** శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో శుక్రవారం కురిసిన వర్షంతో పాటు పిడుగు పడడంతో గూడూరు గ్రామానికి చెందిన కుమ్మరి సత్తమ్మ ,శ్రీకాంత్ ఇద్దరు వ్యవసాయం పొలం వద్ద పనులు చేస్తుండగా అకస్మాత్తుగా వర్షం రావడంతో చెట్టు కిందకు వెళ్లారు. వర్షంతో కూడిన పిడుగు పడడంతో ఇద్దరూ అస్వస్థకు గురయ్యారు వీరిని మెరుగైన వైద్యం కోసం ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలో కుమ్మరి సత్తమ్మ అక్కడికక్కడే మృతి చెందారు. కుమ్మరి శ్రీకాంత్ కు మెరుగైన వైద్యం అందిస్తున్నారని స్థానికులు తెలిపారు.

# ఇచ్చిన హామీలు నెరవేస్తున్న ప్రభుత్వం



- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు , మరెల్లి అనిల్

**కొల్చారం, జూన్ 14 (సిరి న్యూస్):** కాంగ్రెస్ ఏదైతే ఎన్నికలకు ముందు హామీలు ఇచ్చిందో అది ఒక్కటి నెరవేరుస్తుందని, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు , మరెల్లి అనిల్ మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు వారు శుక్రవారం రోజు, పైతర గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారికి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మరేల్లి అనిల్ మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో నిరుపేదలైన లబ్ధిదారులకు, ఇక్కడ కూడా ఇండ్లు ఇవ్వలేదని వారు అన్నారు, అంతేకాదు, మంత్రివర్గ విసరణలో కూడా, దళితులకు చోటు కల్పించడం లేదన్నారు. ఇప్పుడు, ప్రజా ప్రభుత్వం ఇండ్లు లేని వారిని గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.. మంత్రివర్గంలో కూడా, నలుగురు దళితులు మంత్రులుగా ఉండడం గర్వకారణంగా ఉందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం, ఎన్నికలకు ముందు ఏవైతే హామీలు ఇచ్చిందో అవి నెరవేరుస్తుంది, రుణ మాఫీ, 500 గ్యాస్, 200 యూనిట్ల కరెంటు, మహిళలకు ఉచిత బస్సు రవాణా, 500 బోనస్, రైతు భరోసా ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు ఇలా ఎన్నెన్నో మంచి పనులు ప్రభుత్వం చేస్తుంటే, ప్రతిపక్షాలకు ఏం మాట్లాడాలో కూడా తెలియడం లేదని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రెటరీ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు మాజీ ఎంపిటిసి శేఖర్ రెడ్డి యాదవ రెడ్డి కుమ్మరి భూమేష్ లక్ష్మీ నారాయణ శివ కొండయ్య సత్తయ్య ప్రభాకర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

- పైవేటుకు దీటుగా ప్రభుత్వ బడులు
- ప్రధానోపాధ్యాయులు రవీందర్



**చేగుంట, జూన్ 13 (సిరి న్యూస్) :** విద్యార్థులు శ్రద్ధగా చదువుకుంటే భవిష్యత్తులో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ అన్నారు. శుక్రవారం చేగుంట మండలం చందాయిపేట్‌లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ లు అందజేశారు. విద్యార్థుల ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు రవీందర్ మాట్లాడుతూ.. పైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, మా పాఠశాలలో అన్ని మౌలిక వసతులు ఉన్నహి అని, గ్రామం లో ఉన్న విద్యార్థులను, మా ప్రభుత్వ పాఠశాల చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు రవీందర్, ఉపాధ్యాయులు,ఊర్మిళ, శివ కుమార్, నరేష్, అమ్మ పాఠశాల కమిటీ చైర్మన్ శిల విరమణి, అంగన్వాడి టీచర్, గ్రామస్తులు పబ్బ నాగేష్ గుప్తా,అవుబోతు స్వామి యాదవ్, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కు.ని విధానాన్ని తీసివేయాలి



**చేగుంట, జూన్ 13 (సీరి న్యూస్) :** చేగుంట బిజెపి అధ్యక్షులు దొంతి రెడ్డి ఎల్లారెడ్డి శుక్రవారం రోజు మీడియా సమావేశం లో మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల, ఎన్నికల లో ఇద్దరు సంతానం కంటే ఎక్కువ ఉండరాదు అనే నిబంధనను తీసివేయాలి, ఈ నిబందనతో ఎంతో మంది నాయకులు ప్రజలు ఓకరు లేక ఇద్దరు తో సరి పెట్టుకుంటున్నారు ఇప్పటి కే బందుత్వ,వరుసలు, కనుమరుగయ్యే పరిస్థితి కి వచ్చింది,సంతానం ఉత్పత్తి తగ్గడంతో పెండ్లిలు,కూడ కావడం లేదు ఎంతో మంది యువతి యువకులు వయస్సు పై బడి పెండ్లి ల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నిబందన ప్రభుత్వ ఉద్యోగానికి, ప్రభుత్వం ఇచ్చే రాయితీ లకు గాని లేని,ఈ సంతాన నిబందన ఎన్నికల లో పోటి చేసే వారికి ఎందుకు వర్తించాలి, ఈ నిబంధన గురించి ఇటు ప్రభుత్వాలు, కానీ ఎన్నికల కమిషన్ గాని, అలోచించి ఇట్టి నిబంధనను తొలగించాలని చెగుంట భారతీయ జనతా పార్టీ మండల శాఖ తరుపున, మండల పార్టీ అధ్యక్షుడు దొంత్తిరెడ్డి ఎల్లారెడ్డి డిమాండ్ చేసారు.

## ఇల్లులేని పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు

**శివ్వంపేట, జూన్ 13 (సిరి న్యూస్):** సొంత గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం.. వరమని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా,నాయకులు వారాల గణేష్ అన్నారు.

శుక్రవారం శివ్వంపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇల్లు లేని ప్రతి నిరుపేదలకు సొంత ఇంటి కల నెరవేర్చే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని వారన్నారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లు ఇస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందని,రాష్ట్ర ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి కృషితో శివ్వంపేట మండల కేంద్రంలో 40 మంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరైనాయని తెలిపారు,ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, దేనబోయిన కృష్ణ,ప్రభులింగం గౌడ్,అలీ, కమలయ్య గారి వెంకటేష్, బొజ్జ శీను, ఆంజనేయులు, సోను, భరత్, తదితరులు పాల్గొన్నారు

# బడీడు పిల్లలు బడిలో చేరాలి

- విద్యా రంగంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి
- విద్యార్థుల నమోదు పైన దృష్టి సారించాలి
- పాఠశాల పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలి
- మెదక్ అదనపు కలెక్టర్ నగేష్



**కొల్చారం, జూన్ 14 (సిరి న్యూస్):** కొల్చారం మండలం ఎనగండ్ల జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ నగేష్ బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. శుక్రవారం కొల్చారం మండలం ఎనగండ్ల జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ నగేష్ పరిశీలించి పాఠశాలలో మరుగుదొడ్లు తప్పనిసరిగా ఉపయోగంలో ఉండాలని విద్యార్థుల నమోదు శాతం పెరగాలని పాఠశాల పరిశుభ్రత పాటిస్తూ మెరుగైన విద్యా ప్రమాణాలతో నాణ్యమైన గుణాత్మక విద్య అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు..



# వంటేరు జన్మదిన వేడుకలు

**మనోహరాబాద్, జూన్ 13 (సిరి న్యూస్) :** రాష్ట్ర అడవి శాఖ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, గజ్వేల్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని కాళ్ళకల్ బంగారమ్మ దేవాలయంలో ఆయన ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పార్టీ నాయకులంతా వంటేరు నివాసానికి వెళ్లి ఆయనతో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మనోహరాబాద్, శివంపేట తాజా మాజీ ఎంపీపీలు పురం నవనీత రవి కుమార్ ముదిరాజు, హరికృష్ణ, పొట్టోళ్ల వెంకట్ గౌడ్, పూల అర్జున్, హిమాపురం శేఖర్ గౌడ్, మాధవరెడ్డి, భిక్షపతి, కుంట రాజు, ఉదయ్ రంజన్ గౌడ్ , పురం సత్యనారాయణ ముదిరాజ్, రేణు కుమార్, సాయి గౌడ్, కుమార్ గౌడ్, వాసు, చాపరాజు, వెంకటేష్, యాదవ్, లక్ష్మణ్ యాదవ్, చెట్లగౌరారం నర్సింలు తదితరులు ఉన్నారు.

# ఎంవీఐ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు

- సరైన ధృవపత్రాలు లేకుండా నడిపితే బస్సులు సీజ్



**అమీన్ పూర్, జూన్ 13 (సిరిన్యూస్) :** ఫిట్‌నెస్ లేకుండా సరైన ధ్రువపత్రాలు లేకుండా పరిమితికి మించి విద్యార్థులతో బస్సు నడిపితే సీజ్ చేస్తామని పటాన్‌చెరు ఎంవీఐ విజయ్ రావు తెలిపారు. అమీన్ పూర్ పరిధిలోని బీరంగూడ చౌరస్తా వద్ద ఎంవిఐ విజయ రావు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు నిర్వహించారు, ఈ సందర్భంగా విజయరావు మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలు పునః ప్రారంభమైన సందర్భంలో ఫిట్నెస్, వాహన సంబంధిత పత్రాలు లేని బస్సులను, పరిమితికి మించి విద్యార్థులతో నడుపుతున్న బస్సులను, ప్రథమ చికిత్స కిట్ , అగ్నిమాపక పరికరాలు, ఐదు సంవత్సరాల అనుభవం ఉండి బ్యాచ్ నెంబర్ డ్రైవింగ్ లైసెన్స్, డ్రైవరు ఏమైనా మద్యం సేవించాడ, అనే కోణంలో క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనలను పాటించని విఎస్ఆర్ మోడల్ స్కూల్, జోష్ణ మాడల్ స్కూల్ సంబంధించిన రెండు బస్సులను సీజ్ చేసి కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ తనిఖీలు నిర్విరామంగా కొనసాగుతాయని నిబంధనలను సూచనలు పాటిస్తూ విద్యార్థులను క్షేమంగా వారి వారి గమ్యస్థానానికి చేర్చాల్సిన బాధ్యత బస్సు డ్రైవర్ల పైన ఉందని, ఎవరైనా రాష్, నిర్లక్ష్యపు డ్రైవింగ్ కానీ మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే సంబంధిత యాజమాన్యాలకు లేదా 100 నెంబర్ కి కాల్ చేసి, ఆర్టీఏ అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# పిల్లలతో సామూహిక అక్షరాభ్యాసం



- పిల్లలతో సామూహిక అక్షర అభ్యాసం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, జూన్ 13 (సిరి న్యూస్):** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం మంగల్ పేట్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొనీ పిల్లలతో సామూహిక అక్షరబ్యాసం చేయించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి.. ఇట్టి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందన్నారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వ బడుల్లో ప్రారంభ సమయంలోనే విద్యార్థులకు నోటు పుస్తకాలు యూనిఫాం లను పాఠశాల ప్రారంభం అయిన మొదటి రోజే విద్యారులకు అందిస్తున్నాం అన్నారు. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న 10 సంవత్సరాలు పాఠశాలలు ప్రారంభమై నేల గడిచిన విద్యార్థులకు యూనిఫా పాఠ్య పుస్తకాలు అందించే వారు కాదని ఆయన ఎద్దేవ చేశారు. ప్రభుత్వం కొత్త ఆలోచనతో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ, వంటి బడులను ప్రారంభిస్తుందని రాష్టంలో ఇప్పటికే కొన్ని పాఠశాలలో ముందుగా ప్రారంభిస్తున్నామని తరువాత అన్ని పాఠశాలలో ఇదే రకంగా తరగతులు నిర్వహిస్తామని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికఆహారాన్ని అందించాలనే ఉద్దేశంతో మధ్యాహ్నం భోజనం లో మంచి ఆహారాన్ని అందిస్తున్నాం అలగే 10వ తరగతి చదివే విద్యార్థులకు సాయంత్రం సమయంలో స్పెషల్ క్లాసులు నిర్వహిస్తున్న సందర్భంగా విద్యార్థులకు స్నాక్స్ అందివ్వడం జరుగుతుందని వారన్నారు. పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మంచి నిర్ణయాలు చేపడుతుంది కావున విద్యార్థులు ఇది సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును బంగారు బాటగా మార్చుకోవాలని ఎమ్మెల్యే కొనియాడారు. విద్యను బోధించే గురువులకు తల్లితండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని విద్యార్థులకు ఎమ్మెల్యే కోరారు. అనంతరం ఎమ్మెల్యే సామూహిక అక్షరబ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలచే సామూహిక అక్షరాభ్యాసం

**గుమ్మడిదల రూరల్, జూన్ 13 (సిరి న్యూస్) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థుల ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాల యొక్క ఆవశ్యకతను పాఠశాలలో సదుపాయాల గురించి తల్లిదండ్రులకు క్షుణ్ణంగా వివరిస్తున్నారు ఉచిత పుస్తకాలు రెండు జతల దుస్తులు మధ్యాహ్న భోజనం అందిస్తున్నారు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని ఉపాధ్యాయులు కోరారు అలాగే ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలచే సామూహిక అక్షరాభ్యాసం చేయడం జరిగింది.. ఎంఈఓ రాంబాబు కాంప్లెక్స్ హై స్కూల్ హెచ్ఎం సుబ్బలక్ష్మి ప్రాథమిక స్కూల్ హెచ్ఎం విజయ్ కుమార్ ఉపాధ్యాయురాలు సుజాత తాజా మాజీ సర్పంచ్ కంజర్ల శ్రీనివాస్ ఉప సర్పంచ్ తలారి దయానంద్ వార్డు సభ్యులు యాట దయానంద్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# ఖాదిరాబాద్‌లో బడిబాట

**వట్‌పల్లి, జూన్ 13 (సిరి న్యూస్) :** బడిబాట కార్యక్రమంలో భాగంగా రెండో రోజు మండల పరిధిలోని ఎంపీపీఎస్ ఖాదిరాబాద్ పాఠశాల లో సామూహిక అక్షరాబ్యాస కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పాఠశాల ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయురాలు కవిత కుమారి ఆధ్వర్యంలో పాఠశాలల 1వ తరగతి లో ప్రవేశం పొందిన బాల బాలికల తో అక్షరాభ్యాసం జరిపించారు. ఈ కార్యక్రమానికి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ ముఖ్య అతిథి గా పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాల లోనే చదివించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు వినియోగించుకుని పాఠశాల అభివృద్ధి కి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పార్వతమ్మ, ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగనవాడి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

**పెద్దశంకరంపేట, జూన్ 13 (సిరి న్యూస్) :** పెద్దశంకరం పేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామం లో మనస్థాపం తో యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడినట్లు స్థానిక ఎస్ ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపారు. పెద్ద శంకరంపేట మండలం కొత్త పేట కు చెందిన బేగరీ రాజు (32)ఈరోజు ఉదయం వారి పొలంలో చెట్టుకు ఊరి వేసుకొని చనిపోయారని తెలిపారు. ఇతనికి 12 సంవత్సరాల క్రితం ఝరాసంగం మండల పరిధిలోని కక్కెరవాడ గ్రామం చెందిన మహిళ తో వివాహం జరిగిందన్నారు. మృతునికి ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. మృతుడు రాజు నిన్న భూమి విషయంలో కక్కెర వాడకు వెళ్లి రాత్రి తిరిగి వచ్చారన్నారు. ఇవాళ ఉదయం కాల కృత్యాలకు చేను దగ్గరికి వెళ్లి మనస్థాపంతో చెట్టుకు ఉరివేసుకొని చనిపోయారాన్నారు. మృతిని భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపారు.



# కోతులతో భయం భయం

**గుమ్మడిదల రూరల్, జూన్ 13 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మండలంలోని ఆయా గ్రామాలలో కోతుల బేడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు ముఖ్యంగా మండల కేంద్రంలో కోతులు గుంపులతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు ఎక్కడబడితే అక్కడ కోతులు పెద్ద ఎత్తున దర్శనమిస్తున్నాయి రోడ్డుపై వెళ్తున్న సమయంలో భయాందోళనకు గురి చేస్తూ దాడి చేస్తున్నాయి కిరణ షాపులు ఇండ్లు హోటల్లు ఇలా అన్ని చోట్ల కోతులు దాడి చేస్తూ వస్తువులను చిన్న భిన్నం చేస్తున్నాయని వాపోతున్నారు కోతులను అరికట్టడంలో ప్రజా ప్రతినిధులు అధికారులు విఫలమవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి వెంటనే అధికారులు స్పందించి కోతుల బేడదను పరిష్కరించాలని మండల ప్రజలు కోరుతున్నారు..

# పోలీస్‌స్టేషన్ రోడ్డుకు మోక్షం ఎప్పుడు?




- శంకుస్థాపన జరిగి ఐదు నెలలు కావస్తున్నా
- ప్రారంభం కాని రోడ్డు పనులు

**అమీన్ పూర్, జూన్ 13 (సిరిన్యూస్) :** అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో 170 కాలనీలు నూతనంగ మండలంలోని 8 గ్రామాలను సైతం విలీనం చేశారు, మండల వైశాల్యం కూడా చాలా పెద్దది, హైదరాబాద్ కు కూతవేటు దూరం ఉండడంతో ఎంతోమంది సాఫ్ట్వేర్ ఉద్యోగస్తులు ఇక్కడ నివసిస్తూ ఉంటారు, ఇక్కడ భవన నిర్మాణం పనులు పెద్ద ఎత్తున జరుగుతుండడంతో వివిధ రాష్ట్రాల ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున నివసిస్తూ ఉంటారు, క్రైమ్ రేట్ కూడా బాగానే ఉంటుందని చెప్పకోవచ్చు, ఏదైనా సమస్య ఉండి పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేద్దాము అంటే రోడ్డు నరకాన్ని తలపిస్తుందని స్థానికులు వాపోతున్నారు, గత ఐదు నెలల క్రితం సుమారు 50 లక్షల నిధులతో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి రోడ్డుకు శంకుస్థాపన చేశారు, ఆ తర్వాత అధికారులు టెండర్ కూడ పూర్తి చేశారు, ఐదు నెలలు గడుస్తున్న ఇప్పటివరకు ఆ రోడ్డుకు కనీసం చిన్న గుంతను కూడ పూడ్చలేకపోయారు, పోలీస్ స్టేషన్ కు రావాలంటే నరకయాతన కనిపిస్తుందని, ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని అధికారులను ఆదేశించి తొందరగా నూతన రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.



# భూ సమస్యలను తక్షణమే పరిష్కరించుకోవాలి

- ఉప తహసీల్దార్ బాలరాజు



**సదాశివపేట, జూన్ 13 (సిరి న్యూస్) :** సదాశివపేట మండలం కొల్కూరు గ్రామంలో ఉప తహసీల్దార్ బాలరాజు భూ భారతి రెవెన్యు సదస్సులో భాగంగా రైతుల వద్ద నుండి దరఖాస్తులను తీసుకోవడం జరిగింది. రైతులకు ఎలాంటి భూ సమస్యలు ఉన్నా కూడా రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు తీసుకొని వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. భూభారతి ద్వారా రైతులకు ఎక్కడ కూడా అవకతవకలు జరగకుండా ఈ చట్టం పనిచేస్తుంది అన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భూ సమస్యలు ఏవైనా పొరపాట్లు ఉంటే సరిచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాణిక్ రెడ్డి, భూపాల్ రెడ్డి, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు సన్మానం

- సన్మానించిన ట్రెండ్స్ యాజమాన్యం




**సదాశివపేట, జూన్ 13 (సిరి న్యూస్) :** ఇంటర్ లో టాప్ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ట్రెండ్స్ యాజమాన్యం సన్మానించడం జరిగింది. ఈసందర్భంగా భవిత కళాశాల కరస్పాండెంట్ బాలరాజు మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ట్రెండ్స్ యాజమాన్యం టాప్ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శాలువా వేసి పూలమాలతో సన్మానించి, సర్టిఫికేట్, మెడల్స్ ను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ట్రెండ్స్ యాజమాన్యానికి భవిత కళాశాల తరపున అభినందనలు తెలపడం జరిగింది. ఈకార్యక్రమంలో డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, రాజు, అధ్యాపకులు రవి, వీరన్న చారి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గర్భిణి మృతిపై ఎమ్మార్పీఎస్ ఆగ్రహం



**నారాయణఖేడ్, జూన్ 13 (సిరి న్యూస్) :** నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద మండలం కరస్ గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించింది. ఇటీవల జరిగిన గర్భిణీ మహిళ జయశ్రీ మృతి గురించి సమగ్ర సమాచారం సేకరించి. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి వేదనను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రసూతిలో సరైన వైద్య సేవలు అందించకపోవడం, ఆసుపత్రి వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతోనే జయశ్రీ ప్రాణాలు కోల్పోయారన్నారు. ఇది కేవలం వైద్య తప్పిదమే కాకుండా, వ్యవస్థాపిత అసమర్థతకు నిదర్శనం అన్నారు. ఎమ్మార్పీఎస్ బృందంమాట్లాడుతూ.. జయశ్రీ, మృతి పై స్వతంత్ర విచారణ కమిటీ ఏర్పాటు చేయాలి. బాధ్యులైన వైద్య సిబ్బందిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి. బాధిత కుటుంబానికి రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి. ప్రతి గర్భిణీకి ప్రోటోకాల్ ప్రకారం వైద్యం అందించేలా సమగ్ర విధానం రూపొందించాలి. ఇకనైనా ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ స్పష్టం చేస్తోంది. లేదంటే భారీ ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామన్నారు.

# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

- నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**పెద్దశంకరంపేట, జూన్ 13 (సిరి న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా పెద్ద శంకరంపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను యూనిఫామ్ దుస్తులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని విధాల మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందన్నారు. మండల విద్యాధికారి వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాయిని మధు, నాయకులు సురేందర్ రెడ్డి, నారా గౌడ్, ఆర్ ఎన్ సంతోష్ కుమార్, సుభాష్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్. విఠల్, తదితరులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి బైపాస్‌లో చెట్ల నరికివేత

**సంగారెడ్డి మున్సిపాలిటీ జూన్ 13 (సిరి న్యూస్) :**
అనుమతి లేకుండా ప్రభుత్వ స్థలం లో చెట్లు నరికి వేస్తున్నా వాల్టాచట్టం ఉల్లంఘనలు అవుతున్నా పట్టించుకోని అధికారులు సంగారెడ్డి పట్టణంలోని ఆబ్కారీ కార్యాలయం ఎదురుగ బై పాస్ రోడ్డు కు అనుకుని ఉన్న ప్రభుత్వ స్థలం లోని చెట్లను ప్రైవేట్ వ్యక్తులు అనుమతి లేకుండా నరికి వేస్తున్నారు. పచ్చ ధనం కోసం గతం లో పెంచిన చెట్లను నరికి వేయడం పట్ల పట్టణ ప్రజలు అధికారుల నిర్లక్ష్యం పైన ఆవేదన వ్యక్తం చేస్తూ చెట్లు నరికి వేసివారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# బడీడు పిల్లల్ని బడిలో చేర్పించాలి



▪ ఇన్‌స్పెక్టర్ వినాయక్ రెడ్డి

పటాన్‌చెరు, జూన్ 13 (సిరి న్యూస్): తల్లి దండ్రులు తప్పకుండా తమ తమ పిల్లల్ని బడిలో చేర్పించాలని పటాన్చెరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వినాయక రెడ్డి అన్నారు. గురువారం నాడు ఆయన రోడ్లపై తిరుగుతున్న కొంతమంది బడేరు పిల్లల్ని స్థానిక పోలీస్ స్టేషన్కు పిలిపించి వారి వివరాలు కనుక్కొన్నారు. దాదాపు పది మంది చిన్నారులు తమకు ఎవరు లేరని ఆయనతో వాపోయారు. అయితే వారి విషయంలో అనుమానం కలిగిన సిఐ కానిస్టేబుల్ తోటి వారి ఇంటికి పంపించి పూర్తి వివరాలు సేకరించారు. అయితే అందరికీ తల్లి తండ్రి ఉన్నారని కేవలం ఒకరికి మాత్రమే లేరని విచారణలో తేలింది. వెంటనే ఆయన తన సిబ్బందితో కలిసి పిల్లల్ని తీసుకొని స్థానిక వసతి గృహానికి తీసుకొని వెళ్లి పిల్లలకు డ్రెస్సులు పుస్తకాలు ఇప్పించారు. తర్వాత పిల్లలు సొంత ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులకు బడి బడి గురించి కౌన్సిలింగ్ ఇచ్చారు. వెంటనే పిల్లలు అందర్నీ పాఠశాల ల్లో వెంటనే చేర్పించాలని సూచించారు. ఇందులో ఎక్కువ శాతం ఉత్తర భారత దేశానికి చెందిన వారి పిల్లలే ఉన్నారని సి ఐ తెలిపారు. పిల్లలు అందరిని ఈ రెండు మూడు రోజుల్లో వారికి అనువైన ప్రభుత్వ పాఠశాల లో చేర్పిస్తా మని అందుకు వారి తల్లి దండ్రులు సహకారం అందించాలని అన్నారు.

# మా స్థలం మాకు కేటాయించండి

• తిరిగి పద్మశాలి స్మశాన వాటిక పేరు మీద మార్చాలి



అందోల్, జూన్ 13 (సిరి న్యూస్) : జోగిపేట పట్టణ పద్మశాలి సంఘం సభ్యులు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం రెవెన్యూ సదస్సులో ఆర్ ఐ కి వినతి పత్రం అందజేశారు. మా పద్మశాలి సంఘానికి గతంలో అంబటి రాములు వద్ద సర్వే నెంబర్ 1/ఈ లో 39 గుంటల భూమిని స్మశాన వాటిక కొరకు డబ్బులు ఇచ్చి కొనుగోలు చేయడం జరిగింది. దానికి సంబంధించిన డాక్యుమెంట్స్ నెంబర్స్ 2663/1999 రిజిస్ట్రేషన్ చేసుకున్నాం దానికి సంబంధించిన దస్తావేజులు మా వద్ద ఉన్నాయి.కానీ వన్ బి లో పట్టేదారు పాస్ పుస్తకంలో తిరిగి ఆయన పేరే సూయిస్తుంది. కావున స్థానిక తాసిల్దార్ మా డాక్యుమెంట్స్ ను పరిశీలించి మాకు తగిన న్యాయం చేయవలసిందిగా కోరుతూనం మా పద్మశాలి స్మశాన వాటికను తిరిగి మా పేరు పైన చేయవలసిందిగా కోరుతూ స్థలాన్ని అమ్మిన వారిపాస్ బుక్ లోనుంచి తొలగించి పద్మశాలి స్మశాన వాటిక పేరుపైన మార్చాలని కోరుతూ స్థానిక మండల్ తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు నన్నే లక్ష్మణ్,ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు,ప్రధాన కార్యదర్శి,అనంత రాజ్,సుధీర్, ఉపాధ్యక్షులు,కొమ్మె రాజశేఖర్,సత్యం సహాయ కార్యదర్శి, వెంకట్ నర్సు రమేష్ కోశాధికారులు, పులగం శీను,బోడ నందు,కార్యవర్గ సభ్యులు పులగం నాగరాజ్, పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్‌లో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ పెట్రోలింగ్

▪ స్వాగతించిన డీఎస్పీ వెంకట్ రెడ్డి




నారాయణఖేడ్, జూన్ 13 (సిరి న్యూస్): ఖేడ్, పట్టణంలో శుక్రవారం రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బృందం పర్యటన నిర్వహించారు. ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం బలగాలను స్థానికంగా ఉన్న పరిసర ప్రాంతాలను పరిచయం కల్పించడం కోసం స్థానిక పోలీసులతో సంయుక్తంగా శాంతిభద్రతల నిర్వహణపై అవగాహన పెంపొందించేల చేయడం, ఆర్ ఎ ఎఫ్ బృందం ఆఫీసర్లను నారాయణఖేడ్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి ఆత్మీయంగా స్వాగతించారు. పట్టణంలోని ప్రాంతాలను, రహదారులను, భద్రతా పరంగా ముఖ్యమైన స్థలాలను బృందానికి పరిచయం చేశారు. ఆర్ ఏ ఎఫ్ బృందం, నారాయణఖేడ్ పోలీసులతో కలిసి పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల్లో నమ్మకం, భద్రతా పెంపొందించడానికి ఈ కార్యక్రమం నిర్వహించబడిందన్నారు. ఈ ఫోర్స్ తో స్థానిక ప్రజలకు మరియు వ్యాపారవర్గాల్లో భద్రతా భావన్నీ మరింత బలపరుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ సిఐ, ఎస్ఐ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం



హత్నూర, జూన్ 13 (సిరి న్యూస్) : హత్నూర మండలం నవాబు పేట గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు స్థానిక పంచాయతీ అధికారి సాయికిరణ్ తెలిపారు. గ్రామానికి 14 ఇండ్లు మంజూరు కాగా మూడు ఇండ్లకు ముగ్గులు వేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసం

హత్నూర, జూన్ 13 (సిరి న్యూస్) : <బడి బాట కార్యక్రమంలో భాగంగా నూతన విద్యార్థులచే అక్షరాభ్యాస కార్యక్రమం హత్నూర మండలం కొన్యాల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథులుగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రమాదేవి పాల్గొని ఆమె మాట్లాడు ప్రభుత్వ పాఠశాల లను బలోపేతం చేయడానికి మేమందరం ముందుండి అక్షర జ్ఞానాన్ని ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నామని , బడి వయసు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చదవాలని తల్లిదండ్రులకు కోరారు. 10 మంది ఒకటవ తరగతి విద్యార్థులచే అక్షరాభ్యాసం చేయడం, ఉచిత పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, ఎస్ఎంసి చైర్మన్ ప్రవీణ్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇల్లు లేని పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ

▪ నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

నారాయణఖేడ్, జూన్ 13 (సిరి న్యూస్) : నారాయణఖేడ్ నియోజకవర్గం, కంగ్టి మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిధిలోని తడ్కల్, హెూడ్ల రేగడి తాండ, వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుక్రవారం ప్రభుత్వం మంచి మనసుతో గూడు లేని నిరు పేదల సొంతింటి కలను నెరవేర్చలానే ఉద్దేశంతో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందించాలనే ఉద్దేశ్యంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి. అనంతరం ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇండ్ల లక్ష్యమని ఆయన అన్నారు,గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందన్నారు. గత ప్రభుత్వ 10 ఏండ్ల పాలనలో కంగ్టి మండల పరిధిలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదన్నారు.మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్లను నిర్మాణాలు చేపట్టి పూర్తి చేయాలని నిర్మాణ దశను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని ఆయన లబ్ధిదారులకు హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని నిరుపేద మహిళలకు మహిళ సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్లు ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో, హౌసింగ్ అధికారులు, ప్రజా ప్రతినిధులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో సమావేశం

▪ పాల్గొన్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

సంగారెడ్డి మున్సిపాలిటీ, జూన్ 13 (సిరి న్యూస్) : ప్రభుత్వం ప్రవేశపెట్టిన 100 రోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో కార్మికులకు హెల్త్ చెక్ అప్ నిర్వహించారు. అలాగే సంగారెడ్డి మున్సిపాలిటీలో 8వ మరియు 28వ వార్డులలో తడి చెత్త పొడి చెత్త వేరు చేయడంపై మహిళా సంఘాల వారికి అవగాహన కల్పించారు. మున్సిపల్ కార్యాలయంలో 50 ఎస్ హెచ్ జి గ్రూపులకు ఒక కోటి రూపాయల బ్యాంకు లింక్ ఏడి ద్వారా అడిషనల్ కలెక్టర్ చే డిస్ట్రిబ్యూషన్ చేశారు. అలాగే మెప్మా వారి ఆధ్వర్యంలో దీన్ దయాల్ అజీవిక యోజన షహరి మరియు సీట్ వెండర్ స్వనిధి సమృద్ధి మున్సిపల్ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సిడిఎంఎ హైదరాబాద్ స్పెషల్ ఆఫీసర్ జిల్లా వైద్యాధికారి మరియు మున్సిపల్ కమిషనర్ మేనేజర్ టి ఎంసి మరియు టిఏంసి సిబ్బంది పాల్గొన్నారు.